మాట్లాడుతున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

మానవాళి సుఖశాంతులతో వర్ధిల్లాలి

గ్లోరియస్ చర్చిలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 25 : మానవాళి సుఖశాంతులతో వర్ధిల్లాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని గ్లోరియస్ చర్చిలో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడారు. ప్రపంచ శాంతి కోసం ప్రార్థనలు చేసే గొప్ప సంస్కృతి క్రైస్తవంలో ఉందన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ చర్చి పాస్టర్ నిరీక్షణ్, సిస్టిర్ మరియమ్మ, నాయకులు దొమ్మేటి వాసు, నూతి తిరుపతి ఉన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా పట్టణంలోని సెక్రడ్ హార్ట్ పాఠశాలలతో పాటు పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం

జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్

క్రైస్తవులతో కలిసి కేక్ కట్ చేస్తున్న పుట్ట మధూకర్

మంథని, డిసెంబర్ 25: ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయమని జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధూకర్ అన్నారు. మంథనిలోని సీయోను ప్రార్థన మందిరంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ఆయన హాజరయ్యారు. క్రిస్టియన్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు దీవెనలు నియోజకవర్గంలోని ప్రజలందరికీ లభించాలన్నారు. అనంతరం పుట్ట మధూకర్ మత పెద్దలతో కలిసి క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మత పెద్ద జగన్ క్రిస్మస్ ప్రాముఖ్యతను వివరించారు. చర్చి ఆవరణలో క్రైస్తవులంతా సహపంక్తి భోజనాలు చేశారు. పాస్టర్ వల్లూరి ప్రభాకర్, పెంద్రు ప్రసన్నకుమార్, సంఘ పెద్దలు అంకరి కుమార్, మంథని ప్రసాద్, చింతకుంట్ల ప్రేమ్‌కుమార్, రమేశ్, ఈర్ల సదానందం, రామగిరికుమార్ పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న కోలేటి

తిరుమలలోకుటుంబ సభ్యులతో కోలేటి దామోదర్

గోదావరిఖని, డిసెంబర్ 25: రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలకు వెళ్లారు. సోమవారం స్వామివారిని వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు.

నియోజక వర్గ ప్రజలకు రుణపడి ఉంటా

ఎమ్మెల్యే మక్కాన్ సింగ్

గోదావరిఖని, డిసెంబర్ 25: తనను ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజక వర్గ ప్రజలకు రుణపడి ఉంటానని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికులకు ఆదాయ పన్ను రద్దు చేస్తామనీ, కార్మికుల సొంతింటి కలను నెరవేరుస్తామనీ, సింగరేణి సంస్థ పరిరక్షణతోపాటు కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వ పరంగా కృషి చేస్తానని తెలిపారు. రామగుండంలో సింగరేణి సూపర్ స్పెషాలిటీ దవాఖాన ఏర్పాటు చేయిస్తానని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల సహకారంతో నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, అవినీతి రహిత పాలన అందిస్తామన్నారు. ఈనెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మనుస్మృతి భావాలను ప్రతిఘటించాలి

పెద్దపల్లిలో మనుస్మృతి గ్రంథం ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

పెద్దపల్లి టౌన్, డిసెంబర్ 25: మను మధ్యన విద్వేషాన్ని నింపిన మనుస్మృతి భావాలను ప్రతిఘటించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి అశోక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట కేవీపీఎస్, ఎస్ఎఫ్ఐ,ఏఐఎస్ఎఫ్ ప్రజా సంఘాల నాయకులు సోమవారం మనుస్మృతి గ్రంథ ప్రతులను దహనం చేశారు. కేవలం 10శాతం మంది కోసం మెజార్టీ ప్రజలను బానిసలుగా మార్చిన మనుస్మృతిని పాతరవేయాలని పిలుపునిచ్చారు. ఇక్కడ నాయకులు మోదుంపల్లి శ్రావణ్, సీపెల్లి రవీందర్, కొమురయ్య, అర్నకొండ సాయిరాం, అభిలాష్, రామ్‌చరణ్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

I, issue the Public Notice on behalf of SHRIRAM FINANCE LTD Godavarikhani Branch as under:

Shaik Ameenuddin S/o Shaik Mohiuddin R/o Shanthinagar, FCI of Godavarikhani of Ramagundam Mandal of Peddapalli District needs loan by mortgaging the below mentioned property and the Finance Company also accepted for the same after verifying all the relevant documents with regard to the above said property.

SCHEDULE OF THE PROPERTY

RCC roofed house bearing H.No. 21-4-43 constructed in the open land in to an extent of 302.50 Square yards in Sy.No. 583, situated at Shanthinagar, Fertilizer City locality of Godavarikhani of Ramagundam Mandal of Peddapalli District bounded as under:

East : Land of Vendor
West : Land of Vendor
North : Road
South : Land of Latheef

It is hereby informed that if any one has any objection with respect to the above property, please contact within 6 days from the date of notice with proper evidence, in default, SHRIRAM FINANCE LTD, Godavarikhani Branch will release the loan amount treating that there is no objection from anybody and no objection will be entertained thereafter.

Sd/- **Pettem Srinivas,** Advocate
Godavarikhani. Mobile No. 98494 28033

ఏసుక్రీస్తు బోధనలు పాటించాలి

ధర్మారంలో యోహోవా ఈరె చర్చిలో చిన్నారికి కేక్ తినిపిస్తున్న విప్ లక్ష్మణ్ కుమార్

కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

మంథని, డిసెంబర్ 25: మానవాళి ఏసు క్రీస్తు బోధనలను పాటించి ప్రశాంత జీవనం సాగించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మంథనిలోని బేతేలు గాస్పెల్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు మంత్రి శ్రీధర్‌బాబు హాజరయ్యారు. క్రైస్తవులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. యేసు ప్రభువు దీవెనలు, క్రైస్తవుల సహకారంతో తనను మంథని ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించారని, రాష్ట్రంలోనూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకునే శక్తి ఆ ప్రభువు అందించేలా ప్రార్థించాలని మంత్రి పాస్టర్లను కోరారు. మంథని ప్రాంతంలో సైతం ఐటీ, ఇతర పరిశ్రమలను ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా ప్రణాళికాబద్ధంగా తన శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం క్రిస్మస్ వేడుకల్లో భాగంగా మంత్రి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పేద క్రైస్తవులకు ప్రభుత్వం తరపున అందించే క్రిస్మస్ గిఫ్ట్ ప్యాకెట్లను మంత్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీలు కొండ శంకర్, ఆరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, కౌన్సిలర్ పెంద్రి రమాదేవి, కాంగ్రెస్ నాయకులు శశిభూషణ్ కాచే, మూల సరోజన, ఇనుముల సతీశ్, ఐయిలి ప్రసాద్, వొడ్నాల శ్రీనివాస్, పెంద్రు సురేశ్ రెడ్డి, రావికంటి సతీశ్, పాస్టర్లు, సంఘం పెద్దలు, క్రైస్తవులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలు..

మంథని/మంథని రూరల్, డిసెంబర్ 25: పట్టణంలోని సీయోను, హెబ్రోన్, బేతేలు, క్యాథలిక్, గ్లోరియస్, ఆర్‌సీఎంలతో పాటు దుబ్బపల్లిలోని శక్తి మినిస్టరీస్, ధర్మారం, ఆరెంద, గుమునూరు, మల్లారం, సిరిపురం, చిల్లపల్లి, సూరయ్యపల్లి, గాజులపల్లి, బిట్టుపల్లి, తోటగోపయ్యపల్లిలతో పాటు ఆయా గ్రామాల్లోని చర్చిల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చర్చిల్లో పాస్టర్లు, మత పెద్దలు క్రిస్టియన్లతో ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. పలు చర్చిల్లో చిన్నారులు, యువతుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆలరించాయి. వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో కౌన్సిలర్ పెంద్రి రమా సురేశ్ రెడ్డి, గాజులపల్లి సర్పంచ్ కారెంగుల సుధాకర్, కాంగ్రెస్ నాయకుడు శశిభూషణ్ కాచే, పాస్టర్లు వల్లూరి ప్రభాకర్, పెంద్రు ప్రసన్న కుమార్, శ్రీనివాస్‌పాల్, కరుణాపాల్, సంఘ పెద్దలు అంకరి కుమార్, మంథని ప్రసాద్, చింతకుంట్ల ప్రేమ్ కుమార్, అందె రమేశ్, ఈర్ల సదానందం, రామగిరి కుమార్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ ...

కోల్‌సిటీ, డిసెంబర్ 25: క్రిస్మస్‌ను సందర్భంగా క్రైస్తవులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ని వివిధ చర్చిల్లో పాస్టర్లు సోమవారం ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నగరంలోని పలు చర్చిలను అందంగా అలంకరించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ సతీమణి మనాలి పలు చర్చిలకు వెళ్లి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. గోదావరిఖని విఠల్ నగర్, ఫైవింక్లయిన్, గాంధీనగర్‌లో గల ప్రధాన చర్చిలతోపాటు స్థానిక సెక్రెట్ హార్ట్ చర్చిలలో వేడుకలు అంబరాన్ని అంటాయి. వివిధ చర్చి పాస్టర్ల అసోసియేషన్లు వేర్వేరుగా నిర్వహించిన వేడుకల్లో పాస్టర్లు, చిన్నారులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గ్లోరియస్ మినిస్ట్రీ చర్చిలో..

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 25: గౌతమినగర్‌లోని గ్లోరియస్ మినిస్ట్రీ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరయ్యారు. క్రిస్మస్ కేట్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ కార్పొరేటర్లు మహాకాంళి స్వామి, ఎండీ ముస్తాఫా, కాంగ్రెస్, ఎమ్మార్పీఎస్ నాయకులు, పాస్టర్లు నిరీక్షణ్, జోసెఫ్, సెబాస్టియన్ ఫ్రాంక్, బ్రదర్ సన్నీ, కంతి వినోద్, ఈదునూరి రవి, ధూళికట్ట సతీశ్, విపుల్ పాల్గొన్నారు.

తబితా ఆశ్రమంలో...

జ్యోతినగర్, డిసెంబర్ 25: ఫైట్ ఫర్ బెటర్ సోసైటీ ఆధ్వర్యంలో రామగుండంలోని తబితా ఆశ్రమంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆశ్రమ పిల్లలకు కొత్త బట్టలు పంపిణీ చేశారు. చర్చి ఫాస్టర్ జోసెఫ్, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేశ్, ప్రధానకార్యదర్శి గడుప శ్రీకాంత్, జోయెల్ డేవిస్, ఆశ్రమ నిర్వాహకుడు వీరేందర్ నాయక్ ఉన్నారు. రామగుండం బీ కాలనీలోని బెతనీయ చర్చిలో వేడుకలో ఫాస్టర్ చంటిపాల్, తిమోతి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

పెద్దపల్లి కమాన్, డిసెంబర్ 25: పెద్దపల్లి జిల్లా కేంద్రంలో క్రైస్తవులు సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. సీఎస్ఐ, బేతెల్ చర్చిలతో పాటు పలు చర్చిల్లో క్రిస్మస్ కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాస్టర్లు క్రీస్తు బోధనలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో రెవరెండ్ యు. సుధాకర్, సెక్రటరీ చింతల వసంత వరకుమార్, డీసీ మెంబర్ బండ సదానందం, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ధర్మారం మండలంలో..

ధర్మారం,డిసెంబర్25: మండలంలోని చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ధర్మారంలోని యెహోవా ఈరె చర్చిలో నిర్వహించిన వేడుకల్లో ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. చర్చి నిర్వాహకులు, క్రైస్తవులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడారు. ప్రతి రోజు తన సతీమణి ప్రేయర్ చేస్తుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో బ్రదర్ జర్మియా, చర్చి మెంబర్ ప్రభాకర్, నర్సింగాపూర్ ఎంపీటీసీ బద్దం అజయ్‌పాల్ రెడ్డి, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు బొల్లి స్వామి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఓదెల, డిసెంబర్ 25: మండలంలోని గోపరపల్లి బేతస్థ చర్చితో పాటు కొలనూర్, గుంపుల, పొత్కపల్లి, ఓదెల, కనగర్తి, జీలకుంటలో చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చిల్లో కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో ఐఎంఐ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షుడు, పాస్టర్ బొంగాని సదయ్యగౌడ్, దొడ్డె స్వామి, బొంగాని రాజయ్యగౌడ్, సాగర్, సుమన్, శ్యాం, పాల్గొన్నారు.

జూలపల్లి, డిసెంబర్ 25 : జూలపల్లి, కుమ్మరికుంట, వడ్కాపూర్, పెద్దాపూర్‌లోని చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు దారబోయిన నరసింహం కేక్ కట్ చేశారు. ప్రభుత్వం క్రైస్తవులకు సరఫరా చేసిన బట్టలను పంపిణీ చేశారు.ఇక్కడ నాయకులు కొమ్ము పోశాలు, ఏదుల్ల కన్కయ్య, నెరువట్ల ఆనంద్ పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్,డిసెంబర్25 : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, చర్చి ఫాదర్లు, క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కార్మికుల సొంతింటి కలను నెరవేరుస్తాం

- నూతన భూగర్భ గనులను ఏర్పాటు చేస్తాం
- రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

ఆర్జీ-3 ఓసీపీ-1 బేస్ వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

రామగిరి, డిసెంబర్ 25: సింగరేణి కార్మికుల సొంతింటి కలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. ఐఎన్‌టీయూసీ తరపున సింగరేణి ఆర్జీ-3 పరిధి ఏఎల్‌పీ, ఓసీపీ-2 గనులపై సోమవారం నిర్వహించిన ప్రచారంలో మంత్రి మాట్లాడారు. నూతన భూగర్భ గనులను ప్రారంభించి కొత్త ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తామన్నారు. కార్మికుల డిపెండెంట్లకు డబ్బుల ఖర్చు లేకుండానే ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని, కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి హై పవర్ కమిటీ ఒప్పందాలను అమలు చేయించేలా యూనియన్ కృషి చేస్తుందన్నారు. ఈనెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికులంతా ఐఎన్‌టీయూసీని ఆదరించి గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో నాయకులు తొట్ల తిరుపతి యాదవ్, రవీందర్ రెడ్డి, గంట వెంకటరమణా రెడ్డి, బత్తుల రమేశ్, ఉడుత శంకర్, రామ్మూర్తి పాల్గొన్నారు.

మంత్రికి వినతి

సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాల పెంపు చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు అమలు చేయాలని కోరుతూ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు వినతి పత్రం అందజేశారు. కార్మికులు ఆర్ రాజేశం, ఏ రాజేశం, పీ భూమయ్య, పీ శ్రీనివాస్, వీ కుమార్, ఎడ్ల సంపత్, కే సది, మోహన్ ,లింగయ్య, సీహెచ్ రమేశ్ పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం

యైటింక్లయిన్‌కాలనీ, డిసెంబర్ 25 : ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆర్జీ-3 పరిధిలోని ఓసీపీ-1 బేస్ వర్క్‌షాప్‌లో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు. ఎన్నికల్లో గెలిచి మంత్రిగా బాధ్యతలు స్వీకరించి మొదటిసారిగా బేస్ వర్క్‌షాప్‌కు వచ్చిన ఆయనకు కాంగ్రెస్, ఐఎన్‌టీయూసీ శ్రేణులు ఘనస్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నుంచి పార్టీలో, ఐఎన్‌టీయూసీలో చేరిన కార్మికులకు కండువాలు కప్పి ఆహ్వానించి మాట్లాడారు. సింగరేణిలో రాజకీయ జోక్యం తగ్గించి కార్మిక సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి జనక్ ప్రసాద్, డివిజన్ ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, అక్బర్ అలీ, కిషన్‌నాయక్, లక్ష్మణ్ రావు, గడ్డం తిరుపతి, జక్కుల దామోదర్‌రావు, ఇనుగంటి భాస్కర్‌రావు, మేకల తిరుపతి యాదవ్ పాల్గొన్నారు.

సింగరేణి భవిష్యత్‌కు కృషి చేస్తా

యైటింక్లయిన్‌కాలనీ, డిసెంబర్ 25 : సింగరేణి భవిష్యత్‌కు కృషి చేస్తానని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. ఆర్జీ-2 ఏరియాలోని 7ఎల్ఈపీ, వీకేపీ గనిలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. బొగ్గు గని కార్మికుల ఆశీర్వాదంతోనే ఎన్నికల్లో గెలిచినానని గుర్తు చేశారు. పారిశ్రామిక ప్రాంతంలో బొగ్గు ఆధారిత పరిశ్రమలను నెలకొల్పి ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తామన్నారు. కార్యక్రమంలో నర్సింహారెడ్డి, శంకర్ నాయక్, మారెల్లి రాజిరెడ్డి, ఐ సంపత్ రెడ్డి, అక్రమ్, ప్రభాకర్ గౌడ్, ఎట్టెం కృష్ణ, అబ్బిడి రాజిరెడ్డి, అక్బర్ అలీ, కే. సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

సింగరేణి ఎన్నికల్లో ప్రచారం

సెంటనరీకాలనీలో కార్మికుల క్వాటర్లల్లో ప్రచారం చేస్తున్న సీఐటీయూ నాయకులు

పెద్దపల్లి టౌన్, డిసెంబర్ 25: సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో సీఐటీయూ నుంచి పోటీ చేస్తున్న తుమ్మల కృష్ణారెడ్డికి మద్దతుగా సెంటిన రీకాలనీలోని కార్మికుల క్వార్టర్లలో సోమవారం ప్రచారం చేశారు. ఇక్కడ నాయకులు సీఐటీయూ జిల్లా నాయకులు జీ జ్యోతి, అశోక్, ప్రశాంత్ పాల్గొన్నారు.

నియామకం

యైటింక్లయిన్‌కాలనీ, డిసెంబర్ 25 : కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా పట్టణానికి చెందిన ఎండీ శంషొద్దీన్‌ను నియమిస్తూ జిల్లా చైర్మన్ షేక్ అక్బర్ అలీ ఉత్తర్వు లు జారీ చేశారు. రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నియామకపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా మం త్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, జిల్లా చైర్మన్ అక్బర్ అలీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అనాథాశ్రమానికి చేయూత

కోల్‌సిటీ, డిసెంబర్ 25: కమాన్‌పూర్ మండలం లింగాల గ్రామానికి చెందిన కొండేళ్ల శ్రీనివాస్ తన పుట్టిన రోజున గోదావరిఖని గాంధీనగర్‌లో గల ఎండీహెచ్‌డబ్ల్యూఎస్ అనాథ పిల్ల ల ఆశ్రమానికి రూ. 5 వేలు విరాళం గా అందజేశారు. పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశా రు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకుడు పోచంపల్లి రాజయ్య ఉన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

ధర్మారం: మెట్ల పూజలో అయ్యప్ప స్వామి దీక్షా పరులు

ధర్మారం,డిసెంబర్ 25: మండల కేంద్రంలోని సాయి మణికంఠ మోడ్రన్ పాఠశాలలో సోమవారం రాత్రి అయ్యప్పస్వామి పడిపూజ ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ జైన సురేశ్ కుమార్, ఎండీ జైన రమాదేవి ఆధ్వర్యంలో పడిపూజ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దీక్షాపరులు అయ్యప్ప స్వామి భజనలు చేశారు.

సుల్తానాబాద్, డిసెంబర్ 25 : అయ్యప్పస్వామి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని సుల్తానాబాద్ ఎస్సై విజేందర్ అకాంక్షించారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రీనగర్ అభయాంజనేయా స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానం కార్యక్రమంలో భాగంగా ఎస్సై దంపతులు, అల్ఫోర్స్ పాఠశాల ప్రిన్సిపాల్ కంది శ్యాసుందర్ ఇందిరాప్రియదర్శిని దంపతులు దీక్షాపరులకు భిక్ష ఏర్పాటు చేశారు . ముందుగా అయ్యప్పస్వామి చిత్రపటాలకు గురుస్వాములు మిట్టపెల్లి మురళిధర్ గురుస్వామి, సాయిరి మహేందర్ ప్రత్యేక పూజలు చేశారు.

జ్యోతినగర్, డిసెంబర్ 25: ఎన్టీపీసీలోని అయ్యప్ప దీక్షాపరులు సోమవారం ఆరట్టు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. చిలుకలయ్యగుడి నుంచి భక్తులు స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని మేడిపల్లి సెంటర్ వరకు భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. ఇక్కడ దీక్షాపరులు రాజేశం, చింతల సత్యం ఉన్నారు.

వృద్ధుడి ఆత్మహత్య

కాల్వశ్రీరాంపూర్, డిసెంబర్25: కాల్వశ్రీరాంపూర్‌కు చెందిన చెప్యాల నర్సయ్య(73) సోమవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు .పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నర్సయ్య తన ఇల్లు విషయంలో కుమారుడితో కొంత కాలంగా గొడవలు జరుగుతు న్నాయి. దీంతో మనస్తాపానికి గురైన నర్సయ్య తనతో పాటు తన భార్య బాగోగులు చూసుకునే వారు లేరని జీవితంపై విరక్తి చెంది ఆదివారం రాత్రి పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం నర్సయ్యను పెద్దపల్లికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించి చనిపోయాడు. కుమార్తె కారు పాకల కనుకమ్మ ఫిర్యాదు మేరకు కేసున మోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

ఏఐటీయూసీలో చేరిక

గోదావరిఖని, డిసెంబర్ 25: జీడీకే-11వ గనిపై జరిగిన ఎన్నికల ప్రచారంలో చందనాపూర్ సర్పంచ్ శంకర్, రిలే సీ ఓవర్‌మెన్ శ్రీనివాస్ ఏఐటీయూసీలో చేరారు. ఈ మేరకు సంఘం ప్రధాన కార్యదర్శి ఎల్లా గౌడ్, ఆరెల్లి పోశం కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు సంపత్, చక్రపాణి, రాజు, నరేశ్, రాజేశ్వర రావు, భాస్కర్, కిరణ్, రంజిత్, రమేశ్‌బాబు, ప్రకాశ్, రాజమౌళి, నాయిని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు ఎన్నికల్లో గెలిపించండి

గోదావరిఖని, డిసెంబర్ 25 : సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీని గెలిపించాలని అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య కోరారు. జీడీకే-11వ గని, సీఎస్పీ, సివిల్ డిపార్ట్‌మెంట్, ఏరియా హాస్పిటల్, జీఎం కార్యాలయంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామయ్య, ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కవ్వంపల్లి స్వామి, ఆరెల్లి పోచయ్య మాట్లాడారు. సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం, కార్మికుల హక్కుల కోసం కృషి చేస్తున్న ఏఐటీయూసీని గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రంగు శ్రీనివాస్, మాదన మహేశ్, వెంకటరెడ్డి, మేరుగు రాజయ్య, బండి మల్లేశ్, ప్రభుదాస్, సత్యనారాయణ, నాయిని శంకర్, భాస్కర్, నరేశ్ తదితరులున్నారు.

సొంతింటి కల నెరవేరుస్తాం

యైటింక్లయిన్‌కాలనీ, డిసెంబర్ 25 : సింగరేణి బొగ్గు కార్మికుల సొంతింటి కల నెరవేర్చేందుకు కృషి చేస్తామని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక ప్రెస్ భవన్‌లో ఆయన మాట్లాడారు. బొగ్గు గని కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసి హక్కులు సాధించింది సీఐటీయూనేనని తెలిపారు. మాయమాటలు చెప్పి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్న సంఘాలకు బుద్ధి చెప్పాలన్నారు. తాము సింగరేణిలో గెలిస్తే సొంతింటి కల నెరవేర్చడంతోపాటు పెర్క్స్‌పై విధిస్తున్న ఇన్‌కం ట్యాక్స్‌